**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:215 | సోమవారం మార్చి 02, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## భగ్గుమన్న చమురునాడి..

### భారతీయులున్న ట్యాంకర్‌పై ఇరాన్ దాడి..!




అంతర్జాతీయ చమురు రవాణాకు జీవనాడి వంటి హర్మూజ్ జలసంధి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతితో భగ్గుమంది. ఈ కీలక చమురు మార్గాన్ని మూసివేస్తున్నట్లు టెహ్రాన్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఓ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. పలావు దేశ పతాకంతో వస్తున్న స్కైలైట్ చమురు ట్యాంకర్‌పై ఆదివారం ఒమన్‌లోని ముసాండమ్ ద్వీపకల్పం వద్ద ఖసాబ్ పోర్టు వద్ద ఇరాన్ దాడి చేసింది. ఆ సమయంలో నౌకలో మొత్తం 20 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 15 మంది భారతీయులు.. మిగిలిన వారు ఇరాన్ జాతీయులు. ఈ దాడిలో నలుగురు గాయపడ్డారని ఒమన్ వెల్లడించింది.

2లో

### 27 అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు..

## దద్దరిల్లిన పశ్చిమాసియా



తమ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి నేపథ్యంలో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తాజాగా పశ్చిమాసియాలోని 27 అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో ప్రతిదాడులకు దిగింది. దీంతో పలు దేశాల్లో భారీగా పేలుళ్లు జరిగాయి. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ దళాలు నిన్నటి నుంచి ఆరోసారి పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై దాడులు నిర్వహించాయి.
మొత్తం 27 బేస్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. వీటిలో ఇజ్రాయెల్‌లోని టెల్ నోఫ్ ఎయిర్ బేస్, ఇజ్రాయెల్ ఆర్మీ ప్రధాన కార్యాలయం హాకిర్యా కూడా ఉన్నాయి. దీంతోపాటు ఇజ్రాయెల్‌లోని రక్షణరంగ ఫ్యాక్టరీలను కూడా ఇరాన్ టార్గెట్ చేసుకుంది.

2లో

## గల్ఫ్‌లో ఉద్రిక్తత..

### అత్యవసరమైతే తప్ప తెలుగువారు బయటకు రావొద్దు: సీఎం రేవంత్

హైదరాబాద్: ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాడుల దృష్ట్యా వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదురైతే తప్ప తెలుగు ప్రజలు బయటకు రాకూడదన్నారు. తెలుగువారిని రప్పించేందుకు కేంద్రంతో రాష్ట్రం సమన్వయం చేసుకుంటుందని వివరించారు. ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని.. రాష్ట్ర ప్రజల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోందని తెలిపారు.



## న్యాయ వ్యవస్థలో

### మధ్యవర్తిత్వానికి కీలక పాత్ర:



అమరావతి: న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం వల్ల అనేక కేసులు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి సమస్యకు కోర్టుకు రావడమే పరిష్కారం కాదని, కుటుంబ తగాదాల వల్ల కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు'కు ఆయన హాజరయ్యారు. " మధ్యవర్తిత్వం వల్ల న్యాయం జరుగుతుందని ఇరుపక్షాలకు నమ్మకం ఉండాలి. న్యాయవ్యవస్థపై ఎంతో నమ్మకంతోనే ప్రజలు కోర్టులకు వస్తున్నారు. కొన్ని కేసుల్లో కోర్టులు కూడా మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలి. మధ్యవర్తిత్వం ఇవాళ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. దీనివల్ల కలిగే ప్రయోజనాలను అనేక దేశాల్లో చూశాను. పేజి 2లో ▶

## హామీల అమలుకు

### కూటమి ప్రభుత్వం కృషి:

#### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



2లో

పెదకూరపాడు: అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. మహిళలు, చిన్నారుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

## 4 లక్షల మందికి ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు తదితరులు

నారాయణగూడ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో ఏటా కొత్తగా 55 నుంచి 60 వేల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు 'హెచ్‌పీవీ' (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంత్రి శనివారం హైదరాబాద్ కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ల కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుంది. పేజి 2లో ▶



2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం



2లో

నెల్లూరు: నెల్లూరు జిల్లా సంగంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాకపోవడం, నిల్వ చేయలేక ఇబ్బందులు పడటం అనేకసార్లు చూశానని, రైతు కంట కన్నీరు చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు.

## హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా..

### రాజకీయ సన్యాసం తీసుకుంటా: కేటీఆర్



హైదరాబాద్: హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో నడుస్తోంది ప్రజాపాలన కాదని, బుల్డోజర్ పాలన అని ఆరోపించారు. మూసీ బాధితులకు అండగా కేకే నగర్ ఫేజ్ 2 నుంచి మధుపార్క్ రిడ్జ్ వరకు మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలతో కలిసి కేటీఆర్ 'మూసీ దండియాత్ర' నిర్వహించారు. కాంగ్రెస్ అంటే.. మోసం అని తెలిసే నగర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.3,866 కోట్లతో ఎస్టీపీలు నిర్మించడమే కాకుండా, ఒక్క ఇల్లు పడగొట్టకుండా ఉప్పల్ ప్రాంతంలో 5 కి.మీ మేర మూసీ సుందరీకరణ చేసినట్లు గుర్తు చేశారు.

పేజి 2లో ▶

# పేదలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయొద్దు



- పేదల సంక్షేమం: అర్హులైన పేదలకు ఈ నెల 15వ తేదీలోపు ఇళ్ల స్థలాలతో పాటు, రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని దగ్గరుండి ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.
- ప్రతిపక్షాలకు హితవు: పేదలను అడ్డుపెట్టుకుని చిల్లర రాజకీయాలు చేయవద్దని, సంయమనం పాటించాలని ప్రతిపక్షాలకు సూచించారు.
- అక్రమాలపై విచారణ: భూదాన్ భూములపై ఆధారాలతోనే మాట్లాడుతున్నామని, అధికారులు తప్పు చేసి ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఖమ్మం: ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్లలో అర్హులైన పేదలకు ఈ నెల 15లోపు ఇళ్ల స్థలాలతోపాటు రూ.5 లక్షలు దగ్గరుండి ఇప్పిస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అధికారులు తప్పు చేసి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేయకుండా సంయమనం పాటించాలని అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం భూదాన్ భూములపై ఆధారాలతోనే మాట్లాడుతున్నట్లు చెప్పారు. పేజి 2లో ▶

## నెల్లూరు జీజీహెచ్‌లో అగ్ని ప్రమాదం..

### పిల్లల వార్డులో మంటలు




నెల్లూరు: నెల్లూరు జీజీహెచ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పిల్లల వార్డులో మంటలు వ్యాపించాయి. గర్భిణులు, బాలింతలు, ఆస్పత్రి సిబ్బంది భయంతో పరుగులు తీశారు. దట్టమైన పొగతో రోగులు, పిల్లలు ఉక్కిరి బిక్కిరయ్యారు. దీంతో అధికారులు ఆస్పత్రికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టిడిపి నాయకుడు సుధీర్ రెడ్డి నీ పరామర్శించిన డా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 1**
లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూ రాజు గారి పల్లె పంచాయతీ గురవయ్య గారి పల్లె కు చెందిన టిడిపి నాయకులు సుధీర్ బైక్ ప్రమాదంలో గాయపడి రెస్ట్ తీసుకుంటూ ఉన్నారు
ఇంటిదగ్గర వెళ్ళి పమర్శించారు త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని ఆకాంక్షించిన డా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో రామాపురం మండలం అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు యనమల మదన్మోహన్ మండల నాయకులు రామాపురం మండలం క్లస్టర్ ఇంచార్జ్ పప్పిరెడ్డి వినోద్ రెడ్డి ఆదిమూలం చంద్ర, టిడిపి నాయకులు , తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎల్కతుర్తి సోషల్ మీడియా ప్రతినిధిగా జనగాని ప్రవీణ్ గౌడ్

### ఉత్సవాలకు తనవంతు పాత్ర పోషిస్తానాన్న ప్రవీణ్ గౌడ్

**ఎల్కతుర్తి 01మార్చి (జనసముద్రం)**



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నూతన ఉత్సవ కమిటీ సభ్యులను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఏప్రిల్ 26, 27, 28 తేదీలలో 2026 సంవత్సరంలో జరగబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ పెద్ద పండుగను ఘనంగా నిర్వహించేందుకు కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సోషల్ మీడియా ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్, విద్యావేత్త జనగాని ప్రవీణ్ గౌడ్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి గౌడ సంఘ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఓబులేసు కోనలో శ్రీ లక్ష్మీ నరసింహ తిరుణాల మహోత్సవం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 1:**






ఒంటిమిట్ట మండలం ఓబులేసు కోనలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల మహోత్సవం 2 తేదీ సోమవారం జరగనున్నదని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం. రెండు గంటలకు ఎద్దులతో మండలాలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు రాత్రి 7 గంటలకు లక్ష్మీ నరసింహ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుందన్నారు రాత్రి8 గంటలకు పాటల కచేరి ఉంటుందన్నారు. ఈ లక్ష్మీనరసింహ తిరుణాల మహోత్సవానికి ప్రజలు పెరివిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు

## శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

•

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని పవిత్ర శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సీతక్క , ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అర్చనలు నిర్వహించి నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు. భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

# హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా..

మొదటి పేజీ తరువాయి
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాత్రం రెండు, మూడు ఇళ్లు ఉండొచ్చుగానీ, పేదవాడికి ఒక ఇల్లు ఉంటే కంటగింపు ఎందుకని మండిపడ్డారు. రూ.16వేల కోట్లతో డీపీఆర్ పూర్తయ్యే పనికి.. రూ.లక్షన్నర కోట్లు ఎందుకని ప్రశ్నించారు. కమీషన్లకు ఎగబడి ప్రభుత్వానికి విలువ లేకుండా చేశారని దుయ్యబట్టారు. మధుపార్క్ రిట్జ్ మాత్రమే కాకుండా మూసీ పొడవునా 55 కిలోమీటర్ల మేర లక్షాయాభై వేల కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం ఎంతవరకైనా కొట్లాడతామని అన్నారు.

# న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానికి కీలక పాత్ర:

మొదటి పేజీ తరువాయి



మలేషియాలోని లీగల్ బార్ కీలకంగా వ్యవహరిస్తోంది. మనదేశంలో ప్రతిస్థాయిలోనూ మధ్యవర్తిత్వం రావాలి” అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

**యువత, టెక్నాలజీ మన దేశానికి బలం: చంద్రబాబు**
అంతకుముందు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని అన్నారు. రాజధాని అమరావతి గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు వివరించినట్లు తెలిపారు. “ అమరావతిని గొప్ప నగరంగా నిర్మిస్తున్నాం. మన దేశానికి యువత, టెక్నాలజీ పెద్ద బలం. 2047 నాటికి భారత్ నెంబర్‌వన్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది.” అని అన్నారు.

# 4 లక్షల మందికి ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

మొదటి పేజీ తరువాయి
ఈ వ్యాక్సిన్ తొలి నెల రోజులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉంటుంది. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేస్తాం. ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.3-4 వేల ఖర్చయ్యే ఈ వ్యాక్సిన్‌ను రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 లక్షల మందికి ఉచితంగా ఇవ్వబోతున్నాం” అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం: సీజేఐ

తిరుపతి: కోర్టుల్లో వాదనలు సరిగ్గా ఉన్నప్పుడే జడ్జీల నుంచి నాణ్యమైన తీర్పులు వస్తాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. అలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని చెప్పారు. తిరుపతి పరిధిలోని దామినీడులో 16 కోర్టు భవనాల సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ న్యాయం అందించేందుకు నిర్దేశిత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. కోర్టు నూతన భవనంలో న్యాయవాదులకు మంచి సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ సెంటర్ ఉండాలని సూచించారు.

## రోడ్డు భద్రత లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్: 506 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులపై కేసులు నమోదు

**హైదరాబాద్: మార్చి 1 జనసముద్రం న్యూస్,,**
నగరంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి, ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఫిబ్రవరి 27 మరియు 28 తేదీలలో రెండు రోజుల పాటు ప్రత్యేక ‘డ్రంక్ అండ్ డ్రైవ్’ తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 506 మంది వాహనదారులు పట్టుబడ్డారు.
వాహనాల వారీగా వివరాలు: పట్టుబడిన వారిలో వివిధ రకాల వాహనదారులు ఈ క్రింది విధంగా ఉన్నారు:
ద్విచక్ర వాహనదారులు: 401
ఆటో రిక్షా (త్రీ-వీలర్) డ్రైవర్లు: 47
ఫోర్-వీలర్ మరియు ఇతర వాహనదారులు: 58
మద్యం స్థాయిల (దీూజ ూవజవశ్రీం) వివరాలు:
తనిఖీల్లో వెల్లడైన మద్యం స్థాయిల ఆధారంగా నమోదైన కేసుల వివరాలు:
30-50: 104 కేసులు
51-100: 214 కేసులు
101-150: 105 కేసులు
151-200: 43 కేసులు
201-250: 24 కేసులు
251-300: 06 కేసులు
300 పైన: 10 కేసులు
వాహనదారులకు హెచ్చరిక:
మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం ‘జీరో టాలరెన్స్’ (వతీశీ ు శీశ్రీవతీaఅషవ) విధానాన్ని అనుసరిస్తుంది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేస్తున్నాము. రహదారి భద్రత విషయంలో ప్రజలు మరియు వాహనదారులు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.

# భగ్గుమన్న చమురునాడి..

## భారతీయులున్న ట్యాంకర్‌పై ఇరాన్ దాడి..!

మొదటి పేజీ తరువాయి

**ఏమిటీ హర్మూజ్ జలసంధి..**
అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి.
ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

**భారత్‌పై తీవ్ర ప్రభావం**
మన దేశం దిగుమతి చేసుకొనే ఎల్ఎన్‌జీలో సగానికిపైగా ఈ మార్గం నుంచే రావాల్సి ఉంటుంది. హర్మూజ్ మీదుగానే రావాల్సి ఉంది. ఇక రోజువారీ 55లక్షల పీపాల చమురును భారత్ ఈ మార్గం నుంచి దిగుమతి చేసుకొంటోంది. ఇది భారత చమురు అవసరాల్లో 40%శాతానికి సమానం. గత రెండు నెలల్లో ఇది 50% శాతానికి చేరింది. హర్మూజ్‌లో ఇబ్బందులు ప్రపంచ చమురు మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి.

**గతంలోనూ ట్యాంకర్లపై దాడులు**
1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి.

## 27 అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు..

# దద్దరిల్లిన పశ్చిమాసియా

మొదటి పేజీ తరువాయి
ఖతార్ గగనతలం ఆదివారం ఉదయం 7.30 సమయంలో పేలుళ్లతో దద్దరిల్లింది. దాని రాజధాని దోహాలో మొత్తం 11 పేలుళ్లు జరిగాయి. మరోవైపు ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్లు మోగుతూనే ఉన్నాయి.
దుబాయ్‌లో మూడు భారీ పేలుళ్లు సంభవించాయి. ఉదయం 8.15 సమయంలో ఇవి చోటు చేసుకున్నాయి. ఇరాన్ ప్రయోగించిన ఆయుధాలను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు గగనతలంలోనే పేల్చిసినట్లు తెలుస్తోంది. శకలాలు కూలడంతో దుబాయ్‌లో అత్యంత రద్దీగా ఉండే జబిల్ అలీ పోర్టులో భారీగా మంటలు చెలరేగాయి. మరోవైపు అమెరికా నౌకలకు మందుగుండు సరఫరా చేసే ఎంఎస్‌పీ షిప్‌పై నాలుగు డ్రోన్లతో దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. దీనిని ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌లో భాగంగా చేపట్టినట్లు వెల్లడించింది.
ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్ కూడా ప్రజలను అప్రమత్తం చేసింది. సైరన్లు మోగిన వెంటనే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించింది. ఇరాక్‌లోని ఇర్బిల్ ఎయిర్ పోర్టుపై దాడి జరిగింది. దీంతో భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. బాగ్దాద్‌లోని గ్రీన్ జోన్ సమీపంలో తీవ్ర ఆందోళనలు చెలరేగాయి. ఇరాన్ అధినేత ఖమేనీ మృతి నేపథ్యంలో ఇవి తలెత్తాయి.

# హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కృషి:

మొదటి పేజీ తరువాయి
చరిత్రలో తొలిసారిగా అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెదేపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి అప్పుల భారాన్ని మోపిందని విమర్శించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

మొదటి పేజీ తరువాయి
“గత ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకున్న పాపాన పోలేదు. అటువంటి దయనీయ పరిస్థితులు రానివ్వకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆ పరిస్థితులు 90 శాతం మారాయి. రైతులు దళారుల బారిన పడటం, డబ్బు కోసం తిరిగే పరిస్థితులు ఇప్పుడు లేవు. కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ధాన్యం అమ్మిన 24గంటల్లోనే, నేరుగా వారి అకౌంట్లలో డబ్బు జమ అవుతోంది. దళారులు అత్యధిక ధరలు ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు” అని ఆనం చెప్పారు.

# పేదలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయొద్దు

మొదటి పేజీ తరువాయి
పేదలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయవద్దని హితవు పలికారు.
వెలుగుమట్ల గ్రామ సర్వే నంబర్లు 147, 148, 149లోని భూదాన్ భూముల్లో పలువురు ఇళ్లు నిర్మించుకోగా.. సీసీఎల్ఏ, హైకోర్టు ఆదేశాలతో ఈ నెల 24న అధికారులు 652 పైగా ఇళ్లను తొలగించారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూశాఖ విచారణలో నకిలీపత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగుచూడటంతో పలువురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారు. అక్రమ గృహాల తొలగింపుతో రూ.250 కోట్ల విలువైన భూమిని స్వాధీనపరచుకున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న త్రిపుర ముఖ్యమంత్రి

తిరుపతి: తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయాన్ని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా దర్శించుకున్నారు. ఆయన ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఫోన్‌పే స్క్రీన్‌షాట్‌లతో నగదు మోసం యత్నాలు వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి

**నగదు ఇవ్వడానికి ముందు ఖాతా చెక్ చేయండి**

**చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి**

చింతపల్లి, మార్చి 1: జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల కేంద్రంలో కుర్మేడు ఎక్స్ రోడ్‌లో శనివారం ఆన్లైన్ సెంటర్లలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నకిలీ ఫోన్‌పేల ద్వారా డబ్బులు పంపించాం, నగదు ఇస్తారా..?" అంటూ స్క్రీన్‌షాట్‌లు చూపించి నగదు తీసుకెళ్లిన ఘటనలపై చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొంతమంది మోసగాళ్లు నకిలీ ఫోన్ పే యూపీఐ యాప్ ల ద్వారా ద్వారా



డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు నకిలీ స్క్రీన్‌షాట్‌లు చూపించి, వాస్తవంగా ఖాతాలో జమ కాకపోయినా నగదు తీసుకెళ్తున్నారని తెలిపారు. కేవలం స్క్రీన్‌షాట్ ఆధారంగా నమ్మకూడదని, సంబంధిత బ్యాంకు ఖాతాలో డబ్బులు నిజంగా జమ అయ్యాయో లేదో స్వయంగా తనిఖీ చేసిన తర్వాతే నగదు ఇవ్వాలని సూచించారు. ప్రత్యేకంగా ఆన్లైన్ సెంటర్ నిర్వాహకులు, దుకాణదారులు ఇలాంటి లావాదేవీల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు, వాహన నంబర్లు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకుంటే డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉండదని ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. సైబర్ ట్రాన్సాక్షన్‌ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇతరులకు కూడా అవగాహన లేని వారికి కూడా ఈ మోసాల గురించి తెలియజేయాలని ఆదివారం తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను జయప్రదం చేయాలి

**గౌడ సంఘం అధ్యక్షుడు గోడిశాల కుమారస్వామి**

ఎల్కతుర్తి, మార్చి 01 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో ఏప్రిల్ మూడవ వారంలో నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని గౌడ సంఘ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని గౌడ సంఘ కార్యాలయంలో గోడిశాల కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం 9 మందితో ఉన్న పాలకవర్గ గౌడ కమిటీకి అదనంగా మరో ఆరుగురిని చేర్చుతూ ప్రత్యేకంగా రేణుక ఎల్లమ్మ



తల్లి గుడి కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఐదేళ్లకొకసారి జరిగే ఈ ఎల్లమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులందరి సహకారం అవసరమని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి కమిటీలో జనగాని సురేష్, గోడిశాల విజయ్ కుమార్, గోడిశాల నరేష్, కొత్తకొండ శ్రీకాంత్, జనగాని లక్ష్మీనారాయణ, శ్రీపతి బిక్షపతి సభ్యులుగా ఉండగా, సోషల్ మీడియా ప్రతినిధిగా జనగాని ప్రవీణ్ గౌడ్, అర్జున్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ కార్యదర్శి శ్రీపతి సదానందం, ఉపాధ్యక్షుడు గోడిశాల రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, డైరెక్టర్లు గొడిశాల సుమన్ గౌడ్, గొడిశాల విక్రమ్ గౌడ్, కందాల మొగిలి, కొత్తకొండ కుమారస్వామి, గొడిశాల సమ్మయ్య, బుర్ర రవి, జనగాని రాజు, గోడిశాల వినయ్, గోడిశాల ప్రదీప్, గోడిశాల రాజ్‌కుమార్, వివేక్, శ్రీపతి సతీష్ కిషన్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గోడకొండ్లలో శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ ఘనంగా

చింతపల్లి, మార్చి 1: జనసముద్రం న్యూస్ ప్రతినిధి

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల వెంకటేశ్వర నగర్ గ్రామంలోని గుట్టపై వెలసిన స్వయంభు శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు, వాల్ పోస్టర్లను శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నెనావత్ బాలు నాయక్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెనావత్ బాలు నాయక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. గుట్టపై స్వయంభువుగా వెలసిన ఈ క్షేత్రం ప్రాంతీయ భక్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు విశేష ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు




రాబోయే బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను వెల్లడిస్తూ, మార్చి 6, 2026 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం, మార్చి 8, 2026 ఆదివారం ఉదయం 8 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటే భక్తుల కోరికలు నెరవేరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర ఉందని, జాతరను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఆలయ చైర్మన్ పూరే శ్రీదేవి లక్ష్మణ్, గోవర్ధన్, మాస భాస్కర్, మద్దెల కృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర గ్రామ రజక కుటుంబానికి ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి

**ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహుజన నాయకుల నిరసన**

ఎల్కతుర్తి, మార్చ్ 01 (జనసముద్రం):

హనుమకొండ జిల్లా లోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహుజన నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి, నగర్ కర్నూల్ లోని కుమ్మెర గ్రామంలో అగ్రకుల రెడ్ల దాడికి గురైన రజక (చాకలి) కుటుంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ, ఈ ఘటనలో మొత్తం 8 మందిని నిందితులుగా గుర్తించినప్పటికీ కేవలం ముగ్గురినే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, మిగిలిన ఐదుగురు పరారీలో ఉండి 10 రోజులు గడిచినా



వారి ఆచూకీ కనిపెట్టలేకపోవడంవిచారకరమన్నారు. నిందితులు అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో కేసును నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కుల వివక్ష మూలంగా రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసికందు మరణించడం సభ్య సమాజం తలదించుకునే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసు కోవాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజాలు అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తాయని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు రేణుకుంట్ల సాంబయ్య, శనిగరపు రాజకుమార్, ఎర్ర ప్రకాష్, బొంకూరి రాజు, జంపాల కుమార్, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ దేవరకొండ రష్మిక వివాహ సందర్భంగా చింతపల్లి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక అన్నదానం

చింతపల్లి, మార్చి 1: జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో ప్రముఖ సినీనటులు విజయ్ దేవరకొండ రష్మిక మందన వివాహ శుభసందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తి పరవశంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. వివాహ వేడుక సందర్భంగా విజయ్ దేవరకొండ సిబ్బంది ఎదుడొడ్ల వినీల్ రెడ్డి, ముత్యపు వంశీ, దాట్ల వర్మ, జెతిన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.





ఈ కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు నిర్వాహకులు సమగ్ర ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు విజయ్ దేవరకొండ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి, బాబా చిత్రపటాన్ని అందజేసి ఆశీస్సులు తెలిపారు. వివాహ శుభసందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం స్థానికుల ప్రశంసలను అందుకుంది. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని ప్రతిబింబించారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

## వేసవి కాలం ముందస్తు చర్యలు గ్రామంలో తాగునీటి మోటార్లకు మరమ్మతులు





**గ్రామస్తులకు నీటి కష్టాలు కలగకూడదనే లక్ష్యంతో సర్పంచ్ వార్డు సభ్యుల చొరవ**

షాబాద్ మండలం, పెద్దవీడు, జనసముద్రం న్యూస్ మార్చ్ 01 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్.

రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు స్థానిక సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలోని పలు తాగునీటి మోటార్లు పరిశీలించి, అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ సులోచన దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, బొప్పి. శ్రీలత శేఖర్, పవన్ గౌడ్, బి. ప్రవీణ్, గ్రామ నాయకులు, బండోని అశోక్, కె రవి, ఉమ్మడి గ్రామపంచాయతీ,మాజీ నెంబర్లు కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ నెంబర్స్ నారాయణ, ఎల్. రాజు , గ్రామస్తులు పాల్గొనారు.

## హైదరాబాద్ నుండి కుర్మేడ్ గ్రామానికి బస్సు

మార్చి 1: జనసముద్రంన్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామ ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. టి .ఎస్ .ఆర్ టి .సి ఆధ్వర్యంలో కొత్త బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ సహకారంతో ఈ సేవలు అమలులోకి వచ్చాయి. సంతోష్ నగర్ నుంచి రాత్రి 7.30 గంటలకు బయలుదేరే ఈ బస్సు కుర్మేడ్ గ్రామానికి రాత్రి 10 గంటల ప్రాంతంలో చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఉదయం 4.45 గంటలకు కుర్మేడ్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరుతుంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు మరియు అత్యవసర ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా ఈ సమయాలను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య, మాజీ



ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, బస్సు సౌకర్యం ప్రారంభం కావడం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ బస్సు సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రోత్సహించాలని కోరారు. అదేవిధంగా గతంలో ఉన్న మాల్ నుండి కుర్మేడ్ మీదుగా ఆమనగల్ వెళ్లే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామానికి బస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ సభ

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, మార్చ్ 1:-

మండల కేంద్రంలోని మాదిగ అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోని మూడు దశాబ్దాలు పాటు ఎస్సీలను వర్గీకరణ కోసం పోరాటం చేయుట జరిగింది. ఈ పోరాటంలోని ఎందరో మాదిగ ఉద్యమకారులు ప్రభుత్వాల నిర్బంధాలు దెబ్బలకు, ఆత్మబలిధానాలు మాదిగ వీరులు అమరులైనారు. వారి పోరాట ఫలితముగానే ఎస్సీల వర్గీకరణ జరిగిందని తెలియజేస్తున్నాము. అందుకే మార్చి 1 మాదిగ అమరవీరుల సంస్మరణ సభ దినోత్సవంగా మనం జరుపుకొని వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మనం ఎంతో రుణపడి



ఉన్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతురావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోటపల్లి చిన్న సైదులు, మర్రి కరణం, తాటికొండ వెంకటరత్నం, మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు, ఉప అధ్యక్షులు తోటపల్లి శ్రీను, మండల గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజ్, బలుగూరి వెంకటేశ్వర్లు, తోటపల్లి రాజశేఖర్, నారపోగు సురేష్, బి దాసు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఘనాపూర్ గ్రామంలో దోమల నివారణకు స్ప్రే పంపు ప్రారంభం





**గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి , ఉప సర్పంచ్ అంకంపల్లి నర్సింలు**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం మార్చ్ 01( జన సముద్రం న్యూస్):-

కొల్చారం మండలంలోని చిన్న గానాపూర్ గ్రామంలో శనివారం నాడు రాత్రి ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు వార్డు సభ్యులు నూతన స్ప్రే పంపును ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్యని మెరుగుపరిచి దోమల బెడద లేకుండా అన్ని వార్డుల్లో మందు పిచికారి చేయిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు - కారు ఢీ.. ముగ్గురు దుర్మరణం

కళ్యాణదుర్గం గ్రామీణం: ఆర్టీసీ బస్సు, కారు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గువనపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ముదిగలకు చెందిన చెల్లెలు చంద్రకళ (32), తన సోదరులు శివకుమార్ (36), హనుమంత రాయుడు (40) కారులోనే ఇరుక్కుపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనంతపురం నుంచి రాయదుర్గానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరు ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టింది. కర్ణాటకలోని మొలకల్మూర్‌లో జరిగే వివాహానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డీఎస్పీ రవిబాబు, సీఐ హరినాథ్ తమ సిబ్బందితో సంఘటన స్థలికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కలంద్రం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఎల్కతుర్తి మాటు చెరువు గండిపడడంతో -- రైతుల ఆవేదన

**నీరు పంటలకు అందక వృథా అవుతుంది**

**తక్షణమే అధికారులు**

**స్పందించి మరమ్మత్తు చేయాలి**

ఎల్కతుర్తి, మార్చి 1 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా





ఎల్కతుర్తి మండలం పరిధి లోని అనంతసాగర్ గ్రామ సరిహద్దుల్లో ఉన్న మాటు చెరువు గత నాలుగు నెలల క్రితం కురిసిన అకాల వర్షాలకు గండిపడడంతో చెరువులో నిల్వ ఉన్న నీరు పూర్తిగా వృథాగా వెళ్లిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్ట తెగిపోవడంతో పాటు అనుసంధానంగా ఉన్న కల్వర్టు బ్రిడ్జిలు కూడా భారీ నీటి ప్రవాహానికి కూలిపోయాయి.ఈ మాటు చెరువు నీటిపై ఆధారపడి సుమారు 300 మంది రైతులు తమ పంట పొలాలను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. యాసంగి పంట మధ్యలోనే చెరువులో నీరులేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. ముఖ్యంగా వరి, మిర్చి వంటి పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రైతులు తమ సొంత ఖర్చులతో ఇసుక సంచులు తెచ్చి గండిపడిన ప్రాంతంలో తాత్కాలిక అడ్డుకట్ట వేస్తూ నీరు వృథా కాకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇది తాత్కాలిక పరిష్కారమేనని, శాశ్వతంగా చెరువు ఆనకట్టను పునర్నిర్మించి గండిని పూడ్చకపోతే వచ్చే వర్షాకాలంలో మళ్లీ ఇదే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

రైతులు సంబంధిత అధికారులను, వ్యవసాయ శాఖను తక్షణమే స్పందించి గండి ప్రాంతాన్ని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. అలాగే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కడారి సురేందర్, బొజ్జ కిరణ్, ముడతల వనమ్మ, కడారి కొమరయ్య, కడారి బీరయ్య, కడారి రవి, గడ్డం మల్లయ్య, మాటూరి జయపాల్, అర్థం సంపత్, తంగేళ్లపల్లి కిరణ్, కడారి మహేష్, ఉడతల రవి, బొజ్జ రవి, పంగ స్వామి, గడ్డం ఐలయ్య తదితర రైతులు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాటు చెరువు ఆనకట్టను పునర్నిర్మించి శాశ్వత పరిష్కారం చూపకపోతే వచ్చే వర్షాకాలంలో చెరువులో నీరు నిల్వ ఉండదు. దీంతో మా పంటలు, జీవనాధారం పూర్తిగా దెబ్బతింటాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యపై అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేపడతారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# సెయింట్. జోసెఫ్ కళాశాలలో

**ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**

,జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం, మార్చి2, 2026:



భారతదేశానికి నోబెల్ బహుమతి అందించిన మహానుభావుడుడా. సి.వి. రామన్ గారి స్మారకార్థం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని 28 ఫిబ్రవరి 2026న విశాఖపట్నంలోని సెంట్ జోసెఫ్ మహిళా కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విభాగాధిపతి డా. కె. మాణిక్య కుమారి మార్గదర్శకత్వంలో జరిగింది.విద్యార్థులలో సృజనాత్మకత మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సరం బి.ఎస్సి బోటనీ విద్యార్థినులు సిద్ధం చేసిన శాస్త్రీయ నమూనాలు ప్రదర్శించబడ్డాయి. ఆల్గీ సాగు మరియు తినదగిన ఆల్గీ ఉత్పత్తులు, మొక్కల పెరుగుదల మరియు ప్రకాశ సంశ్లేషణ రేటు కొలతలు, వివిధ ధాన్యాలు, సిరిధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ ఉత్పత్తులు, టెరారియం నమూనాలు, సూక్ష్మ వాతావరణ పరికరాలు (అనీమోమీటర్, లక్స్ మీటర్, వర్షపాతం కొలిమి), కణ విభజన మరియు జీవ వైవిధ్య నమూనాలు, శిలీంద్రాల ఉపయోగకర ఉత్పత్తులు (మష్రూములు, ఈస్ట్, వైన్, పెనిసిలిన్), క్రిమిభక్షక మొక్కలు, బోన్సాయ్ మొక్కలు, కాక్టస్, కోన్లు, డిఎన్ఎ మరియు ఆర్ఎన్ఎ నమూనాలు, వివిధ రకాల కలపలు, "వ్యర్థాల నుంచి సంపద" ఉత్పత్తులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు సందర్శకులకు నమూనాలను సమగ్రంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహన పెంపొందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజి గారు అధ్యాపకులు మరియు విద్యార్థినులను అభినందించారు. అనేక మంది అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రదర్శనను సందర్శించారు మరియు నిర్వాహకుల సృజనాత్మక మరియు విజ్ఞాన ప్రదర్శనను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని డా. సిస్టర్ హేమ, డా. పద్మ సుందరి మరియు డా. నాగరాజు సమన్వయం చేశారు. ఈ వేడుకలు డా. సి.వి. రామన్ గారికి నివాళి అర్పిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాయి.

# ప్రభుత్వ బడుల పతనానికి ఉపాధ్యాయుల హక్కుల

**హననానికి అనుకూలంగా ఉన్న విద్యా కమిషన్ రిపోర్ట్**

**విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న విద్యా కమిషన్ నివేదిక**

**టి పి టి ఎఫ్**

మహబూబాబాద్ జిల్లా లో



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలను అధ్యయనం చేసి తగు సూచనలు చేయడానికై ఏర్పాటైన విద్యా కమిషన్ అందజేసిన నివేదిక విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించే విధంగా ఉందని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ విమర్శించారు.లి

తెలంగాణ విద్యా కమిషన్ అందజేసిన రిపోర్టును తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆ రిపోర్టును బుట్ట దాఖలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోర్టు సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు నినాదాలు చేస్తూ భారీ ఎత్తున నిరసన తెలుపుతూ నివేదిక ప్రతులను చెత్తబుట్టలో వేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ విద్యా కమిషన్ రిపోర్టు కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ఉందని దుయ్యపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 26 వేల ప్రభుత్వ పాఠశాలను బాగు చేయడానికి సూచనలు చేయాల్సింది పోయి వాటి స్థానంలో 2000 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సిఫార్ చేయడం విడ్డూరంగా ఉందని, ఈ సిఫార్సులు అమలు చేస్తే రాష్ట్రంలో అనేకమంది బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు.

టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ ఆకునూరి మురళి నేతృత్వంలో అందజేసిన విద్యా కమిషన్ నివేదిక పూర్తిగా అశాస్త్రీయంగా, బడిని ఊరికి దూరం చేసి, ప్రభుత్వ బడులను పాతర వేసే విధంగా ఉందని అన్నారు. ఇంత కాలం పాటు అధ్యయనం చేసి ఇచ్చిన విద్యా కమిషన్ నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందని వాపోయారు. ఉపాధ్యాయుల నియామకం, పదోన్నతులు అదే విధంగా వారి వేతనాల విషయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి చేసిన సూచనలు పూర్తిగా అసంబద్ధంగా ఉన్నాయని, పిఆర్సి, డిఏల ఎగవేతకు ప్రభుత్వమే వారి చేత చెప్పించినట్టుగా ఉందని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీశైలం, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, మల్లెల సాంబయ్య, రాచకొండ ఉపేందర్, వివిధ మండలాల బాధ్యులు ఘనపురం బిక్షపతి, సరెడ్డి రామలింగారెడ్డి, గుండ్ల విజయకుమార్, అక్కినపల్లి బాబురావు, తీగల రమేష్ నర్సింహరాజు, భావ్ సింగ్, సీనియర్ నాయకులు ఎస్ రఘువేందర్, బి అంజయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, దైద వెంకటేశ్వర్లు, డబ్బ నరేష్, గునిగంటి శ్రీను, మనోహర్, రఫీక్, అరుణ, కిరణ్మయి చిందం శ్రీనివాస్, నేలపోగుల దుర్గయ్య, రజియుద్దీన్, కోడం శ్రీనివాస్, కిష్టు, రంజిత్ కుమార్, సోమ రవి, పొద్దుటూరి రమేష్, రవీందర్, నాయిన సుధాకర్, ఎండి ఉస్మాన్, కృష్ణ, సత్య నారాయణ, ప్రభాకర్, ప్రతాప్, మణిశర్మ, వెంకటేశ్వర్లు, సిహెచ్ నాగరాజు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర నాయకులు సీఎం సహాయనిధి చెక్కులు 14 మందికి పంపిణీ

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు**

**అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు**

**మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి**

**జోనల్ నాయకులు వత్తలూరు ఉమామహేశ్వర్ రెడ్డి**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చ్ 01



ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబుళవారిపల్లి మండలంలో పలు గ్రామల ప్రజలు అనారోగ్యం తో బాధపడుతు అప్పులు చేసుకొని చికిత్స పొందుతూ జీవనం కొనసాగిస్తున్న వారికి బి.జె

పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి, నియోజకవర్గం మాజీ ఇంచార్జి గడ్డం చెంగల్ రాజు జోనల్ నాయకులు కొత్తలూరు ఉమామ హేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కోర్లకుంట లోని ఇండ్లురు లక్ష్మమ్మ కు RS:77797,దేవరపల్లి నరసింహులు కీ RS:20000, వి. విష్ణు RS: 37205, కె. సుబ్బమ్మ RS:37114పెద్దరంపాడు గ్రామం లోని మన్నూరు చెంగల్ రెడ్డి కీ RS: 41275,పాణ్యం శంకరమ్మా =o:20675 గోవిందంపల్లి గ్రామం లో లింగం శ్రావణి RS:44000,దక్షరాజు సుబ్బరామరాజు RS:25655 మంగళంపల్లి గ్రామం లోని మచ్చిన సుధామని RS:42919 , అమృతవారిపల్లి లో ఏ.దినేష్ బాబు RS: 40400 రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, సహాయం పొందిన వారు రాష్ట్ర ముఖ్యమంత్రి కీ, డిప్యూటీ ముఖ్యమంత్రి కీ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ గారికి ధన్యవాదములు తెలపారు, ఈ కార్యక్రమం లో పుల్లంపేట మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య,జిల్లా కార్యదర్శి నాగేంద్ర రాజు,సీనియర్ నాయకులు విశ్వనాథ్ నాయడు,పోకల బాలాజీ,ప్రధాన కార్యదర్శి లు కేశవ రాజు,సుబ్రహ్మణ్యం, రాజేష్ వర్మ,,మరియు వేణుగోపాల్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,చిన్న రెడ్డయ్యా,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవనజ్యోతి ఆశ్రమం సందర్శించి సీఎం సహాయనిధి

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు, మండల అధ్యక్షులు రూపేష్ రెడ్డి**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చ్ 01



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓ రంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు రైల్వేకోడూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు ఓబులవారిపల్లి మండలం అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి మరియు రీజనల్ కన్వీనర్లు రీజనల్ సెక్రెటరీ మరియు నంబర్లు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి కళాశాల చదువులలో కాలేజీ విద్యాలయం నా మిత్రుడు నా క్లాస్మేట్ అని బహిరంగంగా ప్రసంగించి అందరికీ పరిచయం చేసిన గడ్డం చంగల్ రాజు, మండల అధ్యక్షులు రూపేష్ రెడ్డి మాట్లాడుతూ మిత్రుడు కళాశాలలో మాతో కలిసి చదువుకున్న గొప్ప మనసున్న స్వామి జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి అని ప్రసంగించారు రాబోయే రోజులలో జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఒక మహోన్నతమైన దేవాలయం లాగా సేవా కార్యక్రమాలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామికి బహిరంగంగా హామీ ఇచ్చారు

జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ఈ ప్రాంతానికి ఆ భగవంతుడు ఇచ్చిన వర ప్రసాదం అన్న ప్రసాదం అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మరియు వత్తలూరు ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు రాబోయే రోజులలో సేవా కార్యక్రమాలకు స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించి మద్దతు ఇస్తామని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కార్యదర్శులు జోనల్ నాయకులు వత్తలూరు ఉమామహేశ్వర్ రెడ్డి మొదలగువారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం బృందం వారికి తెలిపారు.

# తెదేపా కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల భీమ చెక్కును అందించిన ఎమ్మెల్యే మద్దిపాటి.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 1 ద్వారకాతిరుమల.



ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పోలిన ఆంజనేయులు కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును శనివారం రాత్రి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అందజేశారు.ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పోలిన ఆంజనేయులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కార్యకర్తలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ,నేతలు, నాయకులు అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు దేవరపల్లి వీరస్వామి చౌదరి , మాజీ ఎంపీపీ, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,గ్రామ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.భీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

# భక్తులను ఆకర్షించిన కోలాట నృత్యాలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 1 ద్వారకాతిరుమల.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అనివేటి మండపంలో ఆదివారం జరిగిన కోలాట నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఏలూరు జిల్లా వట్లూరు ,కనకమహాలక్ష్మి దేవాలయం

శ్రీ వెంకటలక్ష్మి నందన కోలాట భజన మండలి సభ్యులు ముందుగా స్వామి వారిని, అమ్మవార్లను దర్శించారు అనంతరం అనివేటి మండపంలో 60 మంది సభ్యులతో మహిళలు, చిన్నారులు కలిసి దాదాపు మూడు గంటల పాటు నిరంతరాయంగా కోలాటం నృత్యాలు ప్రదర్శించారు. ఇవి చూపరులను ఆకర్షించాయి. దేవస్థానం అధికారులు కోలాట సభ్యులకు పూర్తి సహకారాలు అందించారు. ఆధ్యాత్మిక వాతావరణాన్ని గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ భక్తులను పరవశింపచేసింది. ఈ కార్యక్రమంలో కోలాట భజన మండలి సభ్యులు, దేవస్థానం ఏఈఓ. మెట్టపల్లి దుర్గారావు, ఏఈ. సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఏలూరు పోలీసుల ఐడియా అదుర్స్.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చ్ 1.**

ఏలూరు పోలీసులు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా ఒక కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. పాత నేరస్థుల ఫోటోలతో "నేను ఎవరో మీకు తెలుసా?"

అంటూ వేసిన ఈ వినూత్న పోస్టర్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.దొంగలకు చుక్కలు చూపిస్తున్న పోలీసులు.. ఊరంతా పాత నేరస్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు వీళ్లు మీ చుట్టుపక్కలే ఉండొచ్చు.. ఏలూరు పోలీసుల వినూత్న ప్రచారం.

సినిమా రేంజ్‌లో పోలీసుల ప్లాన్.. సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతున్న ఫ్లెక్సీ

ఏలూరు జిల్లాలో ఇప్పుడు ఒక ఫ్లెక్సీ హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రాజకీయ నాయకుల పుట్టినరోజుకో లేక శుభాకాంక్షలు చెప్పడానికో ఫ్లెక్సీలు కడతారు. కానీ, ఏలూరు పోలీసులు మాత్రం నేరస్థుల గుండెల్లో వణుకు పుట్టించేలా ఒక వినూత్న ప్రయోగానికి తెరలేపారు. 'నేను ఎవరో మీకు తెలుసా?'అంటూ పాత నేరస్థుల ఫోటోలతో నగరంలోని ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు

నేరాలను అరికట్టడంలో ఏలూరు పోలీసులు స్టైలే వేరు. ఇళ్లల్లో దొంగతనం చేసేవారు, బైక్ దొంగలు, గొలుసు దొంగలు, అంతెందుకు ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లు దొంగిలించే వారి ఫోటోలను కూడా సేకరించి.. వారి పేర్లు, ఊర్ల వివరాలతో సహా ఈ ఫ్లెక్సీలో ప్రదర్శించారు. 'వీరు మీ కంటపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి' అని పరోక్షంగా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ వినూత్న ఆలోచనతో నేరస్థులు బయట తిరగాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఈ ఫ్లెక్సీని చూసిన జనం.. 'పోలీసుల ఐడియా అదుర్స్' అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## ముటుకూరు లో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, మార్చి 1;**

పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో పోరాటాలతో జాతికి 100 తరాల భవిష్యత్తునీ అందించడం కోసం ముందుండి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటాలు చేసి అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దుర్గి మండలం ఇన్చార్జి పులిమెల అన్నారావు మాదిగ, ముటుకూరు గ్రామ కమిటీ అధ్యక్షులు మాచర్ల




సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మాచర్ల ఆంధ్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు పులిమెల మరియదాసు, మాచర్ల పురుషోత్తం,మాచర్ల వసంతం,మాచర్ల దేవదానం, మాచర్ల సతీష్, మాచర్ల ఆదాం, ఫీల్డ్ అసిస్టెంట్ మాచర్ల శ్రీను, మాచర్ల ప్రసాద్ మరియు తదితరులు పాల్గొని, మృత వీరులకు జోహార్లు మరియు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించడం జరిగింది.

# కోట దానం ను ఘనంగా సత్కరించిన తోటి ఉద్యోగులు







**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి1;**

పల్నాడు జిల్లా మాచర్ల లో మలేరియా సబ్ యూనిట్ లో ఫీల్డ్ వర్కర్ గా పనిచేయుచున్న కోట దానం ఉద్యోగ విరమణ సందర్భంగా కోట దానంను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ కె. పి. చారి మాట్లాడుతూ... దానం వృత్తి పట్ల నిబద్ధతో పని చేశారని కొనియాడారు.. తన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని సూచించారు. ఉద్యోగి తన జీవితంలో రిటైర్మెంట్ తప్పదని తను చేసిన కాలంలో పదిమంది మనల్ని పొందాలని కొనియాడారు. ఏఎమ్ఓ (అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్),.. భూపతి రావు. నేను వచ్చిన తక్కువ సమయంలో దానం పనితనం గురించి విన్నానని తెలియజేశారు. పల్నాడులో ఫాగింగ్ పులిగా పేరు ఉండేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబార్డినేట్ ఆఫీసర్ లక్ష్మయ్య, సూపర్వైజర్లు నాగేశ్వరరావు, భాష హెల్త్ అసిస్టెంట్లు డి. మురళీధర్ ,వ్యాగ్యానాయక్ బాలయ్య ,శివ ,శ్రీను, టిబి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకి భూమి పూజ .

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 1 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ఉపాధి హామీ నిధులు నుంచి రూ.1.15 కోటి రూపాయలు మంజూరు చేశారు. తిమ్మాపురం గ్రామ నుంచి మెట్టగూడెం మీదుగా వెంకటకృష్ణ పురం వరకు తారు రోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన తిమ్మాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు.


ఎన్నో ఏళ్ళగా రోడ్డు నిర్మాణానికి నోచుకొని ఈ మూడు గ్రామాల మధ్య లింక్ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకి మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణకి, సొసైటీ చైర్మన్ పోలిన



శ్రీనివాసరావుకి మూడు గ్రామాల గ్రామ పార్టీ నాయకులు ,ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు , గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,గ్రామ పార్టీ నాయకులు గరిమెళ్ళ రాంబాబు , ఆచంట సత్యనారాయణ , కానుమిల్లి విష్ణు , గరిమెళ్ళ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు

## మాచర్ల జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి1;**

మాచర్ల పట్టణం లోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో స్వచ్ఛభారత్.శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో శ1.03.2026 ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర ధ్యేయంగా, స్వచ్ఛ మాచర్ల- గ్రీన్ మాచర్ల లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. మాచర్ల పట్టణంలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్లో అపరిశుభ్రంగా ఉన్న విషయం గమనించిన శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి జెడ్పీ బాయ్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ ఎం .వెంకటేశ్వర్లు యొక్క సూచనలతో హైస్కూల్ పరిసరాలలోని పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించి కొమ్మలను కత్తిరించి శుభ్రం చేసి నీటుగా తయారు చేసినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈరోజు జరిగిన స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జడ్పీ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు మరియు కిడ్స్ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని, పిచ్చి చెట్లను, కంపచెట్లను శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులతో పాటు తొలగించారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గం.ల నుండి 10 గం.ల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా స్వామి వివేకానంద స్ఫూర్తితో మానవసేవయే మాధవ సేవ అన్న ఆయన స్ఫూర్తితో, పరిశుభ్రతలోనే పరమార్థుడు ఉన్నాడు అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తి తో ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా ప్రతి ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి 10గం.ల వరకు నిర్వహిస్తున్నామని గోవింద రెడ్డి తెలిపారు. ఎక్కడ మాచర్లలో పట్టణంలో అపరిశుభ్రంగా ఉన్న వెంటనే గుర్తించి అక్కడ శుభ్రం చేస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని మహానుభావులు కలలు కన్నా నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవాసమితి సభ్యులైన కండ్లకుంట అంగన్వాడి టీచర్ సిహెచ్.రుక్మిణి, జెడ్పీ బాయ్స్ హైస్కూల్ టీచర్ గంగ్రకోట శివసుందరి వరప్రసాద్ ,సుందరమ్మ , మారుతి మరియు విద్యార్థులు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు ఏ రంగంలో అయినా పురుషులకు దీటుగా రాణించాలి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 1**

మహిళలు ప్రతి ఒక్క రంగంలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని , ప్రస్తుతం భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ , ప్రస్తుత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , మాజీ ఐపీఎస్ కిరణ్ బేడీ ఇలా చెప్పుకుంటూ పోతే మరి ఎంతోమంది మహిళలు ఉన్నతమైన రంగాలలో స్థిరపడ్డారని లక్కిరెడ్డిపల్లె ఎస్సై డి శోభ పేర్కొన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక విశ్వ భారతి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి మూడు రోడ్లు కూడలి నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శోభ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు పురుషులతో పాటు సమాన అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. రాజకీయ రంగంలో కూడా



ఎంతోమంది మహిళా మంత్రులు ,మహిళా పార్లమెంటు సభ్యులు , మహిళా శాసనసభ్యులు గా కొనసాగుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నతమైన శిఖరాలను , ఉన్నతమైన పదవులను మహిళలు అలంకరించాలని వారు కోరారు. విద్యార్థినిలు విద్యార్థి దశ నుండే కష్టపడి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థినిలు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దనుండి డబ్బులు తీసుకొని మోసగించిన కేసులో వ్యక్తి అరెస్ట్,,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 1:**

తన అవసర నిమిత్తం, ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు అప్పుగా తీసుకొని మోసగించిన భీమారం గ్రామానికి చెందిన వేముల శ్రావణ్ గౌడ్ ను అరెస్ట్ చేయడం జరిగిందని జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు తెలిపారు, భీమారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైపూర్ ఎసిపి. ఏ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన వేముల శ్రావణ్ గౌడ్, వేముల కిరణ్ గౌడ్, భీమారంలో బేకరీ, హోటల్ వ్యాపారం నిర్వహిస్తూ జీవిస్తున్నారని, అదేవిధంగా వాటర్ ప్లాంట్, పేపర్ ప్లేట్ల తయారీ వ్యాపారం ప్రారంభించినట్టు, ఇసుక వ్యాపారంలో పెట్టుబడులు పెట్టడానికి అని, తెలిసిన వ్యక్తులు సుమారుగా (62) మంది నుండి కోటి 58 లక్షల 25 వేల రూపాయలను తీసుకొని, వ్యాపారంలో పెట్టుబడి పెట్టడంతో పాటు, తన సొంత అవసరాలకు వాడుకున్నాడని, డబ్బు ఇచ్చిన ప్రజలు తిరిగి ఇవ్వమని అడగడంతో కుటుంబంతో సహా పారిపోయాడని, భీమారం గ్రామానికి చెందిన కొత్త పోటు మహేష్ రెడ్డి ఫిర్యాదు మేరకు నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్టు, కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుందని, కోర్టు ద్వారా నిందితున్ని కస్టడీ కీ తీసుకొని తదుపరి విచారణ చేపట్టబోతున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో భీమారం ఎస్సై. ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది మహేష్, మహేందర్, సంతోష్, నజీర్, ముత్తయ్య, పాల్గొన్నారు

## రామయ్య ఇచ్చిన తినేటి విందు లో పాల్గొన్న యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 1**

లక్కీరెడ్డి పల్లె మండలం కుర్నూతల . పంచాయతీ కస్తూరి రాజు గారి పల్లె. కు చెందిన మాజీ డీలర్, టిడిపి కార్యకర్త రామయ్య యాదవ్ ఆహ్వానం మేరకు ఆయన ఇచ్చిన తినేటి విందుకు హాజరైన అటవీ శాఖ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి టిడిపి కార్యకర్తలు నాయకులు, రామయ్య బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో ఆరిఫ్,హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి,బడుగు వాసు, బాబు స్టూడియో విజయ భాస్కర్,జె కే టైలర్,చిర్ల సుధాకర్ యాదవ్,ధర్మ రెడ్డి,గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్,రవి ఆచారి,పెద్దపల్లె బాబు తదితరులు పాల్గొన్నారు

# మాచర్ల పట్టణం లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి 1;**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో(మ్రుతీఎష్ట్ర -8) భాగంగా ఆదివారం మాచర్ల పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మాచర్ల లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురు మహిళలు మరియు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు అందరూ మానవహారంగా ఏర్పడడం జరిగింది. రైల్వే గేటు అవతల ఉన్న గర్ల్స్ హైస్కూల్ నుండి స్థానిక అంబేద్కర్ పార్క్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ మాదినేటి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని, విద్యా మరియు ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని, కిరణ్ బేడీ మరియు సరోజినీ నాయుడు వంటి మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె కోరారు. గురజాల డిఎస్పీ మాట్లాడుతూ.. బాలికలు మరియు మహిళలను ఎవరైనా ఆకతాయిలు అల్లరి చేసినట్లయితే వారు 100 నెంబర్ కి ఫోన్ చేసి చెప్పాలని కోరారు. ఫోన్ చేసిన వారి పేర్లు రహస్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ తురకా వెంకటరమణ మరియు రూరల్ ఎస్ఐ సంధ్యారాణి మేడం తదితరులు పాల్గొన్నారు.


జన నాడి
www.jananadinews.com
09 Feb 2026 - Page 4

**విద్య, వైద్యం ప్రభుత్వం బాధ్యత సమగ్ర అభివృద్ధికి బలమైన ప్రజా విధానాల అ**

జననాడి,ఫిబ్రవరి

దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన రెండు రంగాలు విద్య మరియు వైద్యం. ఒక దేశం ఎంత అభివృద్ధి చెందిందో అంచనా వేయాలంటే అక్కడి ప్రజలకు లభిస్తున్న విద్యా ప్రమాణాలు, ఆరోగ్య సేవల స్థాయి ఆధారంగా నిర్ణయించవచ్చు. అందుకే విద్య, వైద్య రంగాలు ప్రభుత్వపు ప్రధాన బాధ్యతలుగా పరిగణించబడుతున్నాయి. ఇవి కేవలం సేవలు మాత్రమే కాదు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులు.

**విద్య వ్యక్తి వికాసానికి పునాది**

విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తి. ఒక విద్యావంతుడు తన కుటుంబానికే కాకుండా సమాజానికీ దారి చూపగలడు. అందుకే ప్రతి చిన్నారికి ఉచిత, తప్పనిసరి మరియు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ధర్మం. గ్రామీణ, పట్టణ, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాలి.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి. ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, శుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలి. ఉపాధ్యాయుల కొరత లేకుండా నియామకాలు చేపట్టాలి. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా బోధన విధానాలు ఉండాలి.

మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పుస్తకాలు, యూనిఫార్ములు, వసతి గృహాలు వంటి సంక్షేమ ...

ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు మెరుగుపరిస్తే విద్యార్థులకు మరింత అవకాశాలు కలుగుతాయి.

**వైద్యం ప్రతి పౌరుడి జీవన హక్కు**

ఆరోగ్యం లేకపోతే జీవితం అసంపూర్ణం. అందుకే ప్రతి వ్యక్తికి సరైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వపు ప్రధాన బాధ్యత. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంగా ఉండాలి. నిపుణులైన వైద్యులు, తగిన సిబ్బంది, ఆధునిక పరికరాలు, సరిపడిన మందులు అందుబాటులో ఉండాలి.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం కావాలి. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక సేవలు అందాలి. అత్యవసర సేవలు 24 గంటలు అందుబాటులో ఉండాలి. అంబులెన్స్ సేవలు వేగంగా స్పందించేలా వ్యవస్థను మెరుగుపరచాలి.

ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పేదలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వ ...


సామాన్య ప్రజలకు భారంగా ... అందుకే ప్రభుత్వం తన బాధ్యత ... ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయ... విధానాలు కఠినంగా అమలు చేయ...

**సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ సంకల్పం అవ...**

విద్య, వైద్య రంగాలు బలంగా ఉన్న దేశం సమగ్ర అభివృద్ధి ... ఆరోగ్యవంతమైన, విద్యావంతమై... ఆర్థికంగా, సామాజికంగా ముందు... అసమానతలు తగ్గించి సమాన... కల్పించాలంటే ప్రభుత్వం స్పష్టమై... రూపొందించి కట్టుదిట్టంగా అమలు... విద్యా, వైద్యం ప్రభుత్వం బాధ్యత ... అది ప్రజల పట్ల ఉన్న రాజ్యాంగబ... నైతిక కర్తవ్యం. ప్రతి పౌరుడికి ... అందుబాటు వైద్యం అందించిన... ప్రజాస్వామ్యం సాకారం అవుతుం... మారినా ఈ రెండు రంగాల పట్ల... మారకూడదు. ప్రజల భవిష్యత్... రంగాలపై ఆధారపడి ఉంటుంది. విద్యా, వైద్యం బలపడితేనే ... బలపడుతుంది.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుని పరామర్శించిన కాపు సంఘం సభ్యులు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 1 ద్వారకా తిరుమల.**



మాజీ మంత్రి అంబటి రాంబాబుని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపు సంఘం, ద్వారకాతిరుమల కాపు సంఘం సోదరులు ఆదివారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. మీరందరూ నా పై చూపుతున్న ఆదరాభిమానాలను మరువలేనన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని మిల్లి వెంకట రాయుడు, తోట రామకృష్ణ, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, అచ్యుత ఏసుబాబు,ఉక్కుర్తి వెంకటరావు, చిలుకూరు చంద్రశేఖర రావు, అంబటి చిన్న, బొంతు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ 'ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం' (PTP) కార్యక్రమం విశేష స్పందన

**-- ఈ నెల 1 వ తేదీన పరిష్కారం కోరుతూ 285 దరఖాస్తులు**
**-- పన్నులు చెల్లించండి --**
**నగరాభివృద్ధికి సహకరించండి :**
**కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపు**

గ్రేటర్ హైదరాబాద్ నగర పౌరుల ప్రాపర్టీ ట్యాక్స్ సంబంధిత సమస్యలకు వేగవంతమైన పరిష్కారం కల్పించేందుకు జీహెచ్ఎంసీ 'ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం' (పీటీపీ) కార్యక్రమంజీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిల్ కార్యాలయాలలో ఆదివారం నిర్వహించింది.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన పీటీపీ ప్రత్యేక కార్యక్రమంలోరివిజన్ పిటిషన్లు, ట్యాక్స్ అంచనాల సవరణలు, బిల్ కలెక్టర్లు , ఆన్లైన్, ఆర్టీజీఎస్ ద్వారా చెల్లించిన మొత్తాల నమోదు, బకాయిల సవరణలు, కోర్టు కేసుల పరిష్కారం, ఐజీఆర్ఎస్ అంశాలు, స్వీయ అంచనా సమస్యలు తదితర పన్ను సంబంధిత సమస్యలకు



సంబంధించిన దరఖాస్తులను ఈ వేదిక గా డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్లు, వాల్యుయేషన్ అధికారులు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు స్వీకరించారు. పీటీపీ కార్యక్రమం కు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ప్రాపర్టీ ట్యాక్స్ పన్ను సమస్యల పరిష్కారం కోరుతూ ఆదివారం మొత్తం 285 దరఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా ఆస్తి పన్నుల్లో హెచ్చు తగ్గులు, ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణం నమోదు, మ్యుటేషన్ తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి.వీటిని నిబంధనల మేరకు అధికారులు పరిష్కరించనున్నారు.

ఈ నెల 8, 15, 22, 29 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని సర్కిల్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరగనుంది.పన్నులు చెల్లించండి -- నగరాభివృద్ధికి సహకరించండి : కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపుగ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలు తమ ప్రాపర్టీ టాక్స్ చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' (ఓటీఎస్) పథకాన్ని 2025-2026 ఆర్థిక సంవత్సరంకు గానూ ప్రభుత్వం ప్రకటించిదన్నారు.. ఈ స్కీమ్ కింద పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెంటనే పనులను చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# నేను మాట నిలబెట్టుకున్నా...కాంగ్రెస్ ను నిలదీయండి

- **ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులేవి?**
- **హామీలిచ్చి మోసం చేయడంలో కేసీఆర్ ను మించిపోయిన రేవంత్ రెడ్డి**
- **గ్రామాలకు పైసలివ్వని కాంగ్రెస్ గాంధీ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడం సిగ్గు చేటు**
- **పంచాయతీ ఎన్నికలైన వెంటనే కేంద్రం గ్రామాలకు నిధులు మంజూరు చేసింది**
- **గ్రామాల అభివృద్ధి పనులకు నయాపైసా ఇయ్యని రాష్ట్ర ప్రభుత్వం**
- **వీళ్లా గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేది**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్...**
- **గన్నేరువరంలో ఏకగ్రీవమైన పీచుపల్లి గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సహకం అందజేసిన కేంద్ర మంత్రి**

బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ. 10 లక్షల చొప్పున



ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఈరోజు ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ "భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా. అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ఎందుకంటే గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. వీటితోపాటు ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా."అని పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ. 10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంతవరకు నయాపైసా ఇయ్యలే."అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. "హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే... దాదాపు 2 వేలకుపైగటా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమయ్యాయి. కానీ చిల్లిగవ్వ ఇయ్యలే. ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరుతున్నా."అని పిలుపునిచ్చారు."రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలే. ఈ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్దతిలో పైసలిచ్చేందుకు ముందుకొచ్చింది. మాజీ సర్పంచుల బిల్లులు సరే... గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసలేవి? కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. వీళ్లా గ్రామ స్వరాజ్యం....గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది?"అని ఆ ప్రకటనలో విమర్శించారు.

# సమాచార లోపంతోనే శారదా పీఠం భూములపై గందరగోళం

**పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునేందుకు మాకెలాంటి భేషజాలు లేవు**
**మతాన్ని అడ్డు పెట్టుకొని మాపై ప్రతిపక్షాల దుష్ప్రచారం**
**పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ప్రభుత్వం:**
**మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ మార్చి 1 జనసముద్రం న్యూస్,**
కోకాపేట్‌లోని శ్రీ శారదా పీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఆదివారం కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి... అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తోందని అన్నారు. మా ప్రభుత్వానికి భేషజాలు లేవని, తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అసలు విషయం తెలిసిన వెంటనే శారదా పీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకొని కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తమ రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాది బుల్డోజర్ సంస్కృతి కాదని, కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడటం చూసి ఓర్వలేకే కొందరూ మాపై కావాలనే బురద చల్లుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామని, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని స్థానికులకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

# 545 గ్రాముల గంజాయి పట్టివేత..



**హైదరాబాద్ మార్చి 1 జనసముద్రం న్యూస్,**
రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సిబ్బంది కలిసి పెద్ద అంబర్పేట్ ప్రాంతంలోని కుట్లూర్ ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నటువంటి వంశీ మోహన్ కుమార్ ను పట్టుకున్నారు. నిందితుడి వద్ద 545 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు వంశీ మోహన్ కుమార్ గంజాయిని ఒరిస్సా ప్రాంతం నుంచి తీసుకొస్తున్నట్లు పోలీసు ఎక్సైజ్ సిబ్బంది విచారణలో తేలింది. నిందితుడుతో పాటు ఒక టూ వీలర్ను పెద్ద అంబర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సీఐ తెలిపారు.

# జాతీయ స్థాయి టైక్వాండో--కరాటే పోటీల్లో ఎనమదాల అశ్వత్థామ విజయం






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 1:**
గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే--కుంగ్ ఫు--టైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 పోటీలు ఉత్సాహంగా సాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.
కడప జిల్లా ఒంటిమిట్ట మండలానికి చెందిన జనసేన మండల నాయకుడు ఎనమదాల కిరణ్ స్వామి, దీప్తి, వీరి కుమారుడైన ఎనమదాల అశ్వత్థామ ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఫస్ట్ ప్రైజ్ సాధించాడు. గుంటూరులో జరిగిన ఈ జాతీయ స్థాయి క్రీడా వేడుకలో అశ్వద్ధామ కరాటే మాస్టర్ వెంకటేష్ మాస్టర్ వద్ద మెలుకువలు నేర్పగా కరాటే విభాగంలో పోటీపడి మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. అలాగే ప్రొద్దుటూరుకు చెందిన నిఖిల్ విజేతగా నిలిచారు అశ్వత్థామకు సంబంధిత కరాటే అకాడమీ ప్రతినిధులు మెడల్ అందజేసి సత్కరించారు.
అశ్వత్థామ జ్ఞానవిహార్ స్కూల్ విద్యార్థి. ఎనిమిదవ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు విద్యతోపాటు కరాటే లో కూడా తన ప్రతిభతో జిల్లా స్థాయిని దాటి జాతీయ వేదికపై మెరిసిన అతనిని ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి జాతీయ స్థాయి పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, కఠోర సాధనతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు.
అశ్వత్థామ సాధించిన ఈ విజయంతో ఒంటిమిట్ట మండలం క్రీడా రంగంలో మరొక మెట్టు ఎక్కినట్టుగా స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పాపనపల్లి ఎస్సీ సెంటర్ కార్యకర్తకు ఘన వీడ్కోలు






**పాపినేనిపల్లి మార్చి 1 (జన సముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలం అర్ధవీడు సెక్టార్ పరిధిలోని పాపినేని పల్లె గ్రామ పంచాయతీలో ఉన్న పాపినేనిపల్లి ఎస్సీ సెంటర్ కార్యకర్త చల్లగాలి సౌభాగ్యమ్మకు పదవి విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమం బేస్తవారిపేట ఐసిడిఎస్ కార్యాలయంలో సీడీపీఓ కుమారి ఆధ్వర్యంలో జరిగింది. సౌభాగ్యమ్మ 24 సంవత్సరాల పాటు అంగన్‌వాడీ సేవల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించిన సేవలను అధికారులు ప్రశంసించారు.సూపర్వైజర్లు, కార్యకర్తలు ఆమె సేవలను కొనియాడుతూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆమె అంకితభావం ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు.

# రేపు చిన్న వెంకన్న ఆలయం మూసివేత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 1 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 6.20 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఆలయ ద్వారాలను మూసివేస్తారన్నారు. తిరిగి రాత్రి 7:30 గంటలకు ఆలయ ద్వారా తెరిచి ఏకాంతంగా శు ద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మంగళవారం నాడు ఆలయంలో ఏ విధమైన ఆర్జీత సేవలు ,దర్శనాలు లభించవని తిరిగి 4న బుధవారం నుంచి అన్ని సేవలు యధావిధిగా భక్తులకు లభిస్తాయన్నారు. కావున భక్తులు గమనించగలరని ఈవో

